క్లుప్తంగా

గ్రంథ పఠనంతో విజ్ఞానం

సంతమాగులూరు (అద్దంకి): గ్రంథ పఠనంతో విజ్ఞానం వస్తుందని గ్రంథపాలకుడు భాస్కర రెడ్డి అన్నారు. బుధవారం శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి రోజూ విద్యార్థులు గ్రంథ పఠనం చేయడం వల్లన ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చని చెప్పారు. పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సూచనలు పాటిస్తే తల్లీబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

చీరాల టౌన్: గర్భిణులు వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనల, సలహాలు పాటిస్తే ప్రసవాలు సాధారణంగా జరగడంతో పాటు తల్లీబిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారని ఈపూరుపాలెం పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి సూచించారు. బుధవారం ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరీక్షలను చేశారు. రక్తహీనత రాకుండా చూసుకోవాలన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

చీరాల టౌన్: రైతులు పండ్ల తోటలను పెంపకాలను చేసుకోవడం వలన వృద్ధి చెందుతారని, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఎం దాసు బుధవారం తెలిపారు. పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డ్, బ్యాంకు ఖాతా నకళ్లతో హాజరు కావాలని కోరారు.

పేకాట స్థావరంపై దాడి



పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోనికి తీసుకున్న సెబ్ అధికారులు

మార్టూరు: మండలంలోని కోలలపూడిలో పర్చూరు సెబ్ ఎస్‌ఐ శివరాంప్రసాద్ బృందం పేకాట స్థావరంపై దాడి చేశారు. గ్రామంలోని పాత పాల కేంద్రంలో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకొని రూ. 3,950 నగదు స్వాధీనం చేసుకొని మార్టూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో సరోజిని, రెవెన్యూ అధికారులు

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను బుధవారం చీరాల ఆర్డీవో పి.సరోజిని పరిశీలించారు. ఈపూరుపాలెం, తోటవారిపాలెం, పిట్టువారిపాలెం, బోయినవారిపాలెం, సాయికాలనీ గ్రామాల్లో విద్యుత్, మంచినీరు, రెయిలింగ్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఈడీటీ ఆదినారాయణ, మండల ఆర్‌ఐ శేఖర్, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.

జన జాగృతి సభ విజయవంతం చేయండి

అద్దంకి రూరల్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జూలై 7న విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న మాదిగల జనజాగృతి సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ ఆలూరి చిరంజీవి మాదిగ అన్నారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. దాసరి నాగేశ్వరరావు, అనపర్తి ఆదామ్, బాపట్ల జిల్లా కోకన్వీనర్ ప్రత్తిపాటి నాగయ్య పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్టూరు: అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను పర్చూరు ఎస్‌ఈబీ ఎస్సై శివరాం ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి నాగరాజుపల్లిలో స్వాధీనం చేసుకున్నారు. గ్రానైట్ ఫ్యాక్టరీ వద్ద నివాసం ఉంటున్న రాజు అనే వ్యక్తి మద్యం వ్యాపారం చేస్తున్నాడనే సమాచారంతో బుధవారం రాత్రి దాడి చేశారు.

జగనన్నకు జేజేలు

మార్కాపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ తీసుకున్న నిర్ణయంపై కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. గత 20 ఏళ్లుగా కాంట్రాక్ట్ ఉద్యోగుల ఉన్న తాము అలాగే పదవీ విరమణ చేయాల్సి వస్తుందనుకున్న వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన తీపి కబురుతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హర్షించ దగిన విషయం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం క్యాబినెట్ సమావేశంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని నిర్ణయం తీసుకోవటం హర్షించ దగిన విషయం. 2005లో అద్దంకి మండలంలోని శింగరకొండ ప్రసన్నాంజనేయ దేవస్థానంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగంలో చేరా. అప్పటి నుంచి ఉద్యోగానికి భద్రత లేకపోయింది. ఇకపై భార్య, బిడ్డలతో ఆనందంగా గడుపుతాం.

– గుర్రం హరిబాబు, శింగరకొండ దేవస్థానం కాంట్రాక్ట్ ఉద్యోగి

సీఎం జగన్ వలన సాధ్యమైంది



గత 20 సంవత్సరాలుగా చినగంజాం కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నా. ఎన్నో ప్రభుత్వాలు మారినా మా గోడు పట్టించుకున్న దాఖలా లేదు. కేవలం సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి పుణ్యమా అని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.

– నర్రా మురళి, హెల్త్ అసిస్టెంట్, చినగంజాం

చిరకాల ఆకాంక్ష నెరవేరింది



2003 సంవత్సరం నుంచి మేల్ నర్సుగా పనిచేస్తున్నా. మమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి తీసుకున్న నిర్ణయం వలన మా చిరకాల ఆకాంక్ష నెరవేరింది. చాలా సంతోషంగా ఉంది.

– రమణ మూర్తి, ద్రోణాదుల పీహెచ్‌సీ

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం



2007 నుంచి ఎంపీహెచ్‌ఏ మేల్ నర్సుగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నా. మమ్మల్ని రెగ్యులర్ చేస్తూ ఈరోజు సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి తీసుకున్న నిర్ణయం మరచి పోలేం. మా కుటుంబంతో సహా ఆయనను ఎప్పటికీ రుణపడి ఉంటాం.

– ఐ. సింగారెడ్డి, హెల్త్ డిపార్ట్ మెంట్, ద్రోణాదులు పీహెచ్‌సీ (మార్టూరు)

జగనన్నకు రుణపడి ఉంటా



గత 17 సంవత్సరాలుగా పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తగా విధులు నిర్వర్తిస్తున్నా. జగనన్న పాదయాత్రలో ఇచ్చి హామీ కచ్చితంగా నెరవేరుస్తాడన్న నా నమ్మకం నిజమైంది. ఇప్పుడు చాలా ఆనందంగా ఉంది.

– రాయి సతీష్ కుమార్, పంగులూరు

16 ఏళ్ల శ్రమకు గుర్తింపు



వైద్య ఆరోగ్యశాఖలో 16 ఏళ్లుగా హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నా. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమను రెగ్యులరైజ్ చేయటం శుభపరిణామం.

– పి. శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్, బల్లికురవ

క్యాబినెట్ ఆమోదం మా పాలిట వరం



కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామంటూ క్యాబినెట్ ఆమోదం తెలపడం ఎంతో సంతోషకరమైన విషయం. ఎంతో కాలంగా రెగ్యులర్ జీతాలు తీసుకోవాలని మా కుటుంబం ఎదురు చూస్తుండగా.. ఇన్నాళ్ళకు సీఎం నిర్ణయంతో మా కష్టాలు తీరాయి.

– గరికపూడి విజయ ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్, సంతరావూరు పీహెచ్‌సీ

రైతు సంక్షేమానికి పెద్ద పీట



సంతమాగులూరు : సంక్షేమ పథకాలను వివరిస్తున్న కృష్ణచైతన్య



బల్లికురవ: ట్రాక్టరు తోలుతున్న చైతన్య

బల్లికురవ: ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రాయితీపై ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, రైతు భరోసా పెట్టబడి నిధి అందిస్తోందని, రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం బల్లికురవలో రూ.1.2 కోట్ల విలువ చేసే రెండు ట్రాక్టర్లు, వరికోత యంత్రం .. 40 శాతం రాయితీపై అందజేశారు. స్థానిక ఎస్టీ కాలనీలో రూ.12లక్షలతో నిర్మించనున్న సైడు కాలువల నిర్మాణానికి భూమి పూజతో శిలాఫలకం ఆవిష్కరించారు. నక్కబొక్కలపాడు నల్ల వాగుపై చేపట్టిన ఎత్తిపోతల పథకం పరిశీలించారు. అవసరమైన నిధులు మంజూరు చేయించి మరమ్మతులు చేయించాలని కోరారు. బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, షేక్ సీనువలి, ఏడీఏ కేబీ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఏఈలు హనుమంతరావు గిరినాయక్, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, చందూ, దివ్వే రామాంజనేయులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

సంతమాగులూరు (అద్దంకి రూరల్): రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం పాతమాగులూరులో గడప గడపకు మన ప్రభుత్వం రెండో రోజు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉండాలన్నారు. జగనన్న పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, కార్పొరేషన్ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీ తనయుడికి గాయాలు



ప్రమాదంలో గాయపడిన ప్రేమ్‌కుమార్

మార్టూరు: జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ, కొడుకు గాయపడిన సంఘటన జొన్నతాళి సమీపంలో జరిగింది. కొణిదెన గ్రామానికి చెందిన బంటిపురి ప్రేమ్‌కుమార్ తన తల్లి శ్రీలీలతో కలిసి బైకుపై ద్రోణాదులు వెళ్లి తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు బయలు దేరారు. జొన్నతాళి పెట్రోలు బంకులో ఆయిల్ కొట్టించుకొని రహదారిపైకి వచ్చే క్రమంలో బైకు అదుపుతప్పి తల్లీకొడుకులు కింద పడ్డారు. ప్రమాదంలో గాయ పడిన బాధితులను 108 సిబ్బంది మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చినగంజాం: మోటారు వెహికల్ చట్టం ఉల్లంఘిస్తే వాహన దారులకు కఠిన చర్యలు తప్పవని చినగంజాం ఎస్‌ఐ కొమరిశెట్టి సురేష్ హెచ్చరించారు. బుధవారం చినగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. ఆటో డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, మద్యం సేవించి ఆటోలు నడపరాదని సూచించారు.

ఆక్రమణలపై డీపీఓ విచారణ



వేటపాలెం సెంటర్‌లో ఆక్రమణలు పరిశీలిస్తున్న డీపీఓ రమేష్

వేటపాలెం: గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాల ఆక్రమణ గురించి డీపీవో ఏ. రమేష్ బుధవారం విచారణ జరిపారు. వేటపాలెం సెంటర్‌లోని సర్వే నెంబరు 115–2లో 0.01 సెంట్లు ప్రభుత్వ భూమిలో గల ప్రధాన రహదారిని ఆక్రమించి భవనం నిర్మించారని స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి గ్రామానికి చెందిన నాయుడు నాగార్జున రెడ్డి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఫిర్యాదు దారుడిని, ఆక్రమణ దారులను విచారించామని తెలిపారు. భవనం నిర్మాణం తాలుకూ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్‌లను ఇవ్వాల్సిందిగా కోరగా వారు ప్రస్తుతం తమ వద్ద అందుబాటులో లేవని మరి కొంత సమయం ఇవ్వాలని కోరారని డీపీఓ తెలిపారు. అయితే సర్వే నెంబర్ 115–2 కు సంబంధించిన గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులు చూపించాలని పంచాయతీ కార్యదర్శి హరిబాబును డీపీఓ కోరారు. అయితే రికార్డులు తమ కార్యాలయంలో లేవని సెక్రటరీ.. డీపీఓ దృష్టికి తీసుకెళ్లడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

చేనేత ఉత్పత్తుల పేరుతో మోసం చేస్తే చర్యలు



దుకాణాల్లో తనిఖీ చేస్తున్న డీడీ రాజారావు, అధికారులు

చీరాల టౌన్: చేనేత ఉత్పత్తుల పేరుతో మరమగ్గాలపై తయారు చేసిన వస్త్రాలను అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ జి.రాజారావు హెచ్చరించారు. బుధవారం దేవాంగపురి, రామకృష్ణాపురం తదితర గ్రామ పంచాయతీల్లో చేనేత వస్త్రాలు అమ్మకాలు చేసే హ్యాండ్లూమ్స్ షాపులను తనిఖీ చేశారు. దుకాణాల్లో నిల్వ ఉన్న వస్త్రాలకు సంబంధించిన రికార్డులు, నిల్వలను పరిశీలించారు. చేనేత వస్త్రాలను అమ్మకాలు చేసే వారు విధిగా గుర్తింపు మార్కు ఉంచాలన్నారు. బాపట్ల జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి వనజ, డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజవర్ధన్ ఉన్నారు.

నాగండ్లలో నేత్రదానం




దాత హనుమంత రావు (ఫైల్)

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని నాగండ్ల గ్రామంలో నరాల హనుమంతరావు (85) అనే వ్యక్తి మృతి చెందడంతో ఆయన నేత్రాలను కుటుంబ సభ్యుల ఆమోదం మేరకు రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సేకరించారు. కార్నియాలను గుంటూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు సేకరించారు. దాత కుటుంబ సభ్యులు సింగమ్మ, అన్నపూర్ణ, నరసమ్మ, అంజయ్య, వీర రాఘవులును కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహన రావు, జెట్టి వెంకటేశ్వర్లు (స్వామి), భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వర రావు, వంకాయలపాటి శ్రీమన్నారాయణ అభినందించారు.

అభయాంజనేయా ఆదుకోవయ్యా!



చీరాల : 11 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం



స్వర్ణలో వేంచేసిన అభయాంజనేయ స్వామి



చినగంజాం:పోలేరమ్మ అమ్మవారి మూలవిరాట్

చినగంజాం: మండలంలోని కొత్తపాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం శ్రీ పోలేరమ్మ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠతో పాటు మహాగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, పోతురాజు స్వామి, శిఖర కలశ స్థిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో విగ్రహాలను ఉంచి విద్యుత్ దీప కాంతులతో అలంకరించి బాణసంచా కాలుస్తూ అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.

ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆమంచి

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన కొత్తపాలెం పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

స్వర్ణమ్మ తల్లికి ఆడపడుచుల పొంగళ్లు

స్వర్ణ (కారంచేడు): గ్రామ దేవత స్వర్ణమ్మ తల్లి 30వ సిడిమాను, తిరునాళ్ల మహోత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారికి గ్రామస్తులు, భక్తులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున పొంగళ్లను నైవేద్యంగా సమర్పించారు. కారంచేడు, చీరాల, ఇంకొల్లు, చినగంజాం, పర్చూరు, బాపట్ల మండలాలకు చెందిన భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయానికి మాన్యం భూములు లేకపోయినా, ఎలాంటి ఆదాయం లేకపోయినా ఆలయ అభివృద్ధి కమిటీతో పాటు, గ్రామస్తులు ప్రతి ఏటా అమ్మవారి తిరునాళ్లను అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. సీఐ సూర్యనారాయణ, ఎస్‌ఐ శ్రీనివాసరావు బందోబస్తు ఏర్పాటు చేశారు.

చీరాల అర్బన్: స్థానిక వీఆర్‌ఎస్‌వైఆర్‌ఎన్ కళాశాల ప్రాంగణంలో యలమంచిలి గ్రూప్ సంస్థల ఆధ్వర్యంలో 11 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని బుధవారం అత్యంత వైభవంగా ఆవిష్కరించారు. కార్యనిర్వాహక ప్రతినిధులు రామకృష్ణ, ఉషారాణి, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

కారంచేడు: స్వర్ణలో గురువారం శ్రీ అభయాంజనేయ స్వామి దివ్య కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు కోటి రూపాయల వ్యయంతో 72 అడుగులు ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం పూర్తి చేసి దాని కింద 19 అడుగుల మందిరం ఏర్పాటు చేయనున్నారు.

జె.పంగులూరు: మండల పరిధిలోని బూదవాడలో బుధవారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఏక శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రత్యేక పూజలు చేసిన చైతన్య

సంతమాగులూరు (అద్దంకి): మండలంలోని పుట్టావారిపాలెం గ్రామంలో బుధవారం కోదండ రామ స్వామి దేవాలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. ఏపీ శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ కమిటీ సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. బంధువుల రాకతో పండగ వాతావరణం నెలకొంది.



చినగంజాం: పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమంచి



ఆశీర్వచనం అందుకుంటున్న చైతన్య

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ Union Bank of India

సింగరాయకొండ బ్రాంచ్

ట్రంకు రోడ్డు, ఆర్‌టీసి బస్టాండు దగ్గర, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, పిన్-523101

ఫోన్ నెం.8210009657 , ఇ-మెయిల్ : UBIN0805092@UNIONBANKOFINDIA.BANK

స్వాధీనత ప్రకటన

(రూల్ 8(1)) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులకు డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయిలను మరియు తదుపరి వడ్డీని చెల్లించమని కోరడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు / హామీదారులు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ తెలిపిన తేది.03.06.2023న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు. ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి చార్జీకి లోబడి ఉంటాయి.

1 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీ బాపట్ల హరి ప్రసాద్, తండ్రి : బాపట్ల అంజనేయులు, పెద్ద గొల్లపాలెం, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, పిన్ - 523101. 2. శ్రీ సల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్ - 523101.
డిమాండ్ నోటీసు తేది : 13-03-2023 — స్వాధీనత తేది : 03-06-2023
బకాయి మొత్తం : తేది.31.01.2023 నాటికి రూ.7,51,799/- (అక్షరాలా ఏడు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.13, సర్వే నెం. 380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ సల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అ.లు రోడ్డు-24 అడుగులు, పడమర : 20 అ.లు రోడ్డు-24 అడుగులు, ఉత్తరం: ప్లాటు నెం.14 యొక్క స్థలం - 55 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.12 యొక్క స్థలం-55 అడుగులు.
ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.14, సర్వే నెం.380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ సల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అ.లు రోడ్డు - 24 అడుగులు, పడమర : 20 అ.లు రోడ్డు - 24 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.15 యొక్క స్థలం - 55 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.13 యొక్క స్థలం - 55 అడుగులు.
ఐటమ్ నెం.3 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.15, సర్వే నెం.380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ సల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అ.లు రోడ్డు - 24 అడుగులు, పడమర : 20 అ.లు రోడ్డు - 24 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.16 యొక్క స్థలం - 55 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.13 యొక్క స్థలం - 55 అడుగులు.

2 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీ చల్లా కృష్ణా రెడ్డి, తండ్రి : అంజి రెడ్డి, 4-56, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101. 2. శ్రీ అలవల తిరుమల రెడ్డి, తండ్రి : సుధాకర రెడ్డి, 4-56, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101. 3. శ్రీ గుండాల విజయ భాస్కర్, తండ్రి : వెంకటేశ్వర రెడ్డి, ఇంటి నెం.4-40, వెంకటేశ్వర కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, -523101.
డిమాండ్ నోటీసు తేది : 31-10-2022 — స్వాధీనత తేది : 03-06-2023
బకాయి మొత్తం : తేది.31.01.2022 నాటికి రూ.13,88,157/- (అక్షరాలా పదమూడు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట యాభై ఏడు రూపాయలు మాత్రమే) అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ రెవిన్యూ మండలం, మూలగుంటపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.50/4,56/1 మరియు 57/1 లో 290 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు ఏదైనా నిర్మాణం చేయడంతో సహా యావత్తు ఆస్తి శ్రీ చల్లా కృష్ణా రెడ్డి, తండ్రి : అంజి రెడ్డి మరియు శ్రీ అలవల తిరుమల రెడ్డి, తండ్రి : సుధాకర రెడ్డి గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : బజారు, దక్షిణం :ప్లాట్ నెం.56 లో స్థలం, పడమర: లింగా రెడ్డి ఆంజనేయ ప్రసాద్ రెడ్డి గారి స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం.54 లో స్థలం.

3 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీమతి గంగవరపు కృష్ణవేణి, భర్త : జి.నరసారెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101. 2. శ్రీ గుండల విజయభాస్కర రెడ్డి, తండ్రి : జి.వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101.
డిమాండ్ నోటీసు తేది : 13-03-2023 — స్వాధీనత తేది : 03-06-2023
బకాయి మొత్తం : తేది.31.01.2023 నాటికి రూ.9,00,515.00 పై (అక్షరాలా తొమ్మిది లక్షల ఐదు వందల పదిహేను రూపాయలు మాత్రమే) అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, 2వ లైన్, వెంకటేశ్వర గిరిజన కాలనీ, 4వ బ్లాకు, అసెస్‌మెంట్ నెం.193, డోర్ నెం.4-35, సర్వే నెం.40/2ఎ వద్ద 193.60 చ.గ.లు విస్తీర్ణం గల భూమి & ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనము శ్రీమతి గంగవరపు కృష్ణవేణి, భర్త : జి.నరసారెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : షేక్ పుకిసాహెబ్ గారి ఇల్లు-79.3 అడుగులు, పడమర: కుమారి స్థలము-79.3 అడుగులు, ఉత్తరం: రోడ్డు-22 అడుగులు, దక్షిణం : గుండ్ల రామిరెడ్డి గారి ఇల్లు-22 అడుగులు.

4 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీమతి గుండల రజని, భర్త : జి.విజయభాస్కర రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101., 2. అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి : ఎ.నారాయణ, దూబగుంట, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పిన్-523105.
డిమాండ్ నోటీసు తేది : 02-03-2023 — స్వాధీనత తేది : 03-06-2023
బకాయి మొత్తం : తేది.31.01.2023 నాటికి రూ.12,61,737.00 పై (అక్షరాలా పన్నెండు లక్షల అరవై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, దూబగుంట ఏరియా, సర్వే నెం.81/18 వద్ద 299 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి : ఎ.నారాయణ గారికి చెందినది.
హద్దులు : తూర్పు : గుండవరపు మాల్యాద్రి గారి స్థలము-61 అడుగులు, పడమర : గొర్రెపాటి రమేష్ నాయుడు స్థలము-61.4 అడుగులు, ఉత్తరం : 10 అడుగులు వెడల్పు బజారు-41 అడుగులు, దక్షిణం : గుండవరపు మాల్యాద్రి గారి స్థలము - 47 అడుగులు.

5 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీమతి కనమర్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు, ఇంటి నెం.2-111, ట్రంక్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101, 2. శ్రీ కొల్లె సాంబశివరావు, తండ్రి : కె.నరసింహ రావు, ఇంటి నెం.1-88, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101.
డిమాండ్ నోటీసు తేది : 02-03-2023 — స్వాధీనత తేది : 03-06-2023
బకాయి మొత్తం : తేది.31.01.2023 నాటికి రూ.12,61,737.00 పై (అక్షరాలా పన్నెండు లక్షల అరవై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ దగ్గర, పట్టా నెం.80, 4వ వార్డు, సర్వే నెం.48 వద్ద 260 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు శ్రీమతి కనమర్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు గారికి చెందినది. హద్దులు: తూర్పు : రోడ్డు, పడమర : పలివర్తి అప్పల రాజు మరియు ఇతరుల స్థలము, ఉత్తరం : కనమర్లపూడి పున్నారావు గారి స్థలము, దక్షిణం : శ్యామల వెంకటేశ్వర్లు గారి స్థలము.

6 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీ కొల్లె సాంబశివరావు, తండ్రి : కె.నాగరసింహారావు, ఇంటి నెం.1-88, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101. 2. శ్రీమతి కనమర్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు, ఇంటి నెం.2-111, ట్రంక్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101.
డిమాండ్ నోటీసు తేది : 02-03-2023 — స్వాధీనత తేది : 03-06-2023
బకాయి మొత్తం : తేది.31.01.2023 నాటికి రూ.9,93,922.00 పై (అక్షరాలా తొమ్మిది లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ దగ్గర, పట్టా నెం.80, 4వ వార్డు, సర్వే నెం.48 వద్ద 255.127 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు శ్రీమతి కనమర్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు గారికి చెందినది. హద్దులు: తూర్పు : రోడ్డు, పడమర : వి.అప్పల రాజు మరియు సర్కా సుబ్బులు మరియు ఇతరుల స్థలము, ఉత్తరం : మట్టా రమేష్ గారి స్థలము, దక్షిణం : కనమర్లపూడి సరోజనమ్మ గారి స్థలము.

7 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీమతి కుంచాల వెంకటరత్నం, భర్త : కోటేశ్వర రావు, ఇంటి నెం.7-345, గోపాల్‌నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, పిన్-523101. 2. తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి : వెంకటేశ్వర్లు, ఇంటి నెం.73378, శ్రీరామ్‌నగర్, వడ్డేపాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, పిన్ - 523101. 3. శ్రీ సల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్ - 523101.
డిమాండ్ నోటీసు తేది : 13-03-2023 — స్వాధీనత తేది : 03-06-2023
బకాయి మొత్తం : తేది.31.01.2023 నాటికి రూ.11,42,067.00 పై (అక్షరాలా పదకొండు లక్షల నలభై రెండు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే) అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, కొండముడుసుపాలెం గ్రామం, ప్లాటు నెం.193, సర్వే నెం.లు 87, 92/ఎ4, 90/2, 90/5, 90/7, 90/1, 90/4, 90/8, 90/3, 90/6, 86/1, 93/1, 93/2, 89 ల వద్ద 283.22 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ సల్లాపుల రవికుమార్, తండ్రి : కె.వెంకట సుబ్బయ్య గారికి చెందినది.
హద్దులు : తూర్పు : ఇతరుల భూమి - 33 అడుగులు, పడమర : 24 అ.లు వెడల్పు బజారు - 33 అడుగులు, ఉత్తరం : ఇతరుల భూమి-79.9 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.194 - 74.9 అడుగులు.

తేది : 03-06-2023, ప్రదేశం : సింగరాయకొండ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్